తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
23 డిసెంబర్ 2024
పేజీలు : 08
Follow :

# ఘనంగా సింగరేణి ఆవిర్భావదినోత్సవ వేడుకలు..

◆ మేడిపల్లి ఓసీపీలో రూ.3,000 కోట్ల వ్యయంతో.. 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్ నిర్మాణం..

◆ ఉద్యోగులకు మంచినీటి సరఫరాకు రూ.35 కోట్ల వ్యయంతో.. ర్యాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ నిర్మాణం..

◆ జనగామ ప్రాంత అభివృద్ధి పనులు.. ◆ ఆర్‌జీ-1 జనరల్ మేనేజర్ లలిత్‌కుమార్..



**గోదావరిఖని, జనంసాక్షి:** సింగరేణి ఆర్‌జీ-1 ఏరియా ఆవిర్భావదినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు సింగరేణి ఆర్‌జీ-1 జీఎం డి.లలిత్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా సింగరేణి జీఎం కార్యాలయ ఆవరణలో జనరల్ మేనేజర్ పతాకావిష్కరణ చేశారు.అనంతరం ఆయన మాట్లాడారు. సింగరేణి దినోత్సవ వేడుకలకు సింగరేణీయులు, సింగరేణీయుల కుటుంబ సభ్యులకు, ప్రజాప్రతి నిధులకు, యూనియన్ నాయకులకు పురప్రముఖులకు, సింగరేణి దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన మన సంస్థ ఉత్తమ ప్రభుత్వ సంస్థగా పేరు వచ్చిందంటే ఇది మన అందరి సమిష్టి కృషి ఫలితమే. మన దేశ పారిశ్రామిక ప్రగతిలో ముఖ్యంగా దక్షిణ భారత దేశానికి వెలుగువివ్వడంలో సింగరేణీయులందరూ భాగస్వాములేనన్నారు. సింగరేణి సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్దేశించిన లక్ష్యం 72 మెట్రిక్ టన్నులు ఉండగా, ఇప్పటి వరకు 48.03 మెట్రిక్ టన్నుల లక్ష్యానికిగాను 44.10 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి 32శాతం లక్ష్యాన్ని వేరుకుందన్నారు.ఆర్‌జీ-1 ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 49.40 మెట్రిక్ టన్నులు కాగా, ఇప్పటి వరకు 43.82 మెట్రిక్ టన్నులకు గాను 31.03 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించి 89శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని నమోదు చేసుకున్నామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సాధ్యమైనంత వరకు మనకు కేటాయించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి ప్రతి ఒక్కరు తమవంతు భాధ్యతగా కృషి వేద్దామని తెలిపారు. ఈ సందర్భంగా మారుతున్న బొగ్గు అవసరాలు, డిమాండ్ నేపథ్యంలో ఉత్పాదకత పెంచి ఉత్పత్తి వ్యయం తగ్గించుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. వినియోగదారులకు నాణ్యమైన బొగ్గు పంపిణీపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్‌జి-1ఏరియాలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంచడానికి గాను ఉద్యోగులకు అవగాహన కల్పించడానికి మల్టీడిపార్ట్‌మెంట్ సదస్సులు ఈ నెల 10 నుండి 14 వరకు మైన్స్, డిపార్ట్‌మెంట్స్‌ను సందర్శించామన్నారు.

ఈ నెల 9 నుండి 21 వరకు జరిగిన వార్షిక రక్షణ వక్షోత్సవాలలో జీడీకే.11వ గని మొదటి స్థానంలో, జీడీకే.2,2ఎ గనులు రెండవ స్థానంలో నిలిచాయని జీఎం పేర్కొన్నారు.అంతేకాకుండా జీడీకే.1వ గనిలో అత్యుత్తమ పర్యావరణ విభాగంలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు. హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆర్‌జీ-1 ఏరియాలో జీడీకే.1,3, జీడీకే. 2,2ఎ, జీడీకే.11 ఇంక్లైన్ అండర్ గ్రౌండ్ బావులు,జీడీకే కోల్‌మైన్ ఓపెన్‌కాస్ట్ నుండి బొగ్గు ఉత్పత్తి చేస్తున్న విషయం తెలిపిందేనన్నారు. జీడీకే.11గనిలో2 కంటి న్యూస్ మైనర్ల ద్వారా బొగ్గు ఉత్పత్తి తీస్తున్నామన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నెల వరకు ఆర్‌జీ-1 ఏరియోలో జీడీకే. సియం ఓపెన్ కాస్ట్ నుండి 484 కోట్ల లాభాలు రాగా, భూగర్భ గనులు 210 కోట్ల నష్టాలతో నడుస్తున్నాయన్నారు. అయినా మొత్తంగా ఆర్.జి-1 ఏరియా 274 కోట్ల లాభాలతో ముందుకు సాగుతున్నదన్నారు.సింగరేణి సంస్థలో మేనేజ్మెంట్ ట్రైనీ (ఎంటీ) మైనింగ్, ఈడియం, పర్సనల్, ఐఎంఈటీ, అసిస్టెంట్ ఫోర్మెన్ (ఎలక్ట్రికల్), ఎలక్ట్రిషియన్, ఫిట్టర్ వంటి ఉద్యోగాలలో మహిళలను నియమించుకోవడంలో సింగరేణిలో నూతన శకం మొదలైందన్నారు.కొత్తగా చేరిన మహిళా ఉద్యోగులకు జీఎం శుభాకాంక్షలు తెలిపారు. జి.డి.కె.1 వద్ద ఏర్పాటు చేసిన కంటిన్యూయస్ అంబియట్ ఏయిర్ క్వాలిటి మానిటరింగ్ స్టేషన్ ద్వారా గాలి స్వచ్ఛతను నిరంతరం పర్యవేక్షించడం జరుగుతున్నదన్నారు.

మిగతా 10లో..



## జర్నలిస్ట్ రఫీని సన్మానించిన ముస్లిం జేఏసీ జిల్లా అధ్యక్షుడు అబూబకర్ ఖాలీద్

**కరీంనగర్, డిసెంబర్ 23 జనంసాక్షి :** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయూ అనుబంధం) ఇటీవలే ఎల్ఎండి కాలనీలో జరిగిన ఎన్నికల్లో కరీంనగర్ జిల్లా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా విజయం సాధించిన సీనియర్ జర్నలిస్ట్ ఎండి రఫీని, కరీంనగర్ ముస్లిం జెఏసి జిల్లా అధ్యక్షుడు హెూటల్ మానేరు అధిపతి షేక్ అబూబకర్ ఖాలీద్, పాత బజార్ లోని ఆయన నివాసంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా అబూబకర్ ఖాలీద్ మాట్లాడుతూ... ఎండి రఫీ జర్నలిజంతో పాటు ప్రజల సమస్యలపై కూడా తనదైన ముద్ర వేశారని, ఇస్లామీయ ధార్మిక సేవలో గత 20 సంవత్సరాలుగా విశేషంగా సేవలందించారని, ఆయన విజయం జర్నలిస్టుల హక్కుల సాధనకు ఉపయోగపడాలని ఆశిస్తున్నానని అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగవ మూల స్తంభమైన పత్రిక రంగం అన్ని వర్గాల గొంతుకగా పనిచేయాలని, చట్టసభల వరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను చేరవేసి, వారందరికీ సమన్యాయం చేకూరే విధంగా అందరికీ సమాన హక్కులు పొందే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. సన్మానించిన వారిలో అలీ భాయి, సులేమాన్, ఉస్మాన్, మహబూబ్, షంషేర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# దేహదానానికి సింగరేణి జీఎం అంగీకారం..

◆ సింగరేణి-డే సందర్భంగా ప్రకటించిన లలిత్‌కుమార్..

◆ సదాశయ ఫౌండేషన్‌కు అంగీకార పత్రం..

◆ పలువురు ప్రశంసలు..



గోదావరిఖని, జనంసాక్షి: అన్ని దానాలోకెళ్ళ అవయవ దానం గొప్పదని రామగుండం సింగరేణి సంస్థ ఆర్జీ-1 జీఎం డి .లలిత్‌కుమార్ అన్నారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రామగుండం అర్జీ-1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ సోమవారం స్ఫూర్తదాయక మైన నిర్ణయం తీసుకున్నారు. గోదావరిఖని జవహర్ నగర్ లోని సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో సింగరేణి ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన సదాశయ ఫౌండేషన్ స్టాల్ ను జీఎం సందర్శించారు. నేత్ర , అవయవ, శరీర దానంపై సదాశయ ఫౌండేషన్ ప్రతినిదులు చేస్తున్న కృషిని జీఎం అభినందించారు. సింగరేణిలో కూడా నేత్ర, అవయవ, శరీర దానాలపై మరింత అవగాహన కల్పించడానికి తనవంతు సహకారాన్ని అందిస్తామని అన్నారు.ఈ సంర్భంగా అప్పటికప్పుడే స్పందించిన జీఎం తన మరణానంతరం కూడా నేత్ర, అవయవ, శరీరాన్ని దానం చేస్తానని సంతకం చేసిన అంగీకారం పత్రాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టీ.శ్రవణ్ కుమార్ కు అందజేశారు. మరణించిన తర్వాత అవయవాలు, దేహం మట్టిలో, నిప్పులో కలిసిపోకుండా ఇతరులకు పునర్జన్మ కల్పించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జీఎం పిలుపునిచ్చారు. జీఎం తీసుకున్న స్ఫూర్తదాయకమైన నిర్ణయాన్ని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిజిఎం కిరణ్‌బాబు, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్‌కుమార్, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, ప్రతినిధులు రవీందర్, సుందర్, అన్నపూర్ణ, బోల్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెను సందర్శించి సంఘీభావం తెలిపిన ప్రసన్న హరికృష్ణ

### పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. ప్రసన్న హరికృష్ణ

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 23 (జనంసాక్షి) :

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో స్థానిక కలెక్టరేట్ ఎదుట గత 14 రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెను సందర్శించి సంఘీభావం తెలిపిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ప్రసన్న హరికృష్ణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 19,600 మంది సమగ్ర శిక్ష ఉద్యోగులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని, మీరంతా ఐక్యంగా ఉండి డిమాండ్లను సాధించేవరకు ఉద్యమించాలని, ప్రభుత్వ ఉపాధ్యాయులు, లెక్చరర్ల

మిగతా 11లో..



# రాజకీయ కుట్ర తోనే ఓటర్లను తొలగించారు..

## మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు వలగొండ వేణుగోపాలరావు

తంగళ్ళపల్లి డిసెంబర్ 23 (జనంసాక్షి).
తంగళ్ళపల్లి మండలం, కస్బె కట్కూర్ గ్రామంలో ఒకేసారి 82 ఓట్లను తొలగించడానికి నిరసిస్తూ బిఆర్ఎస్ నాయకులు తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ మండల ఫోరం సర్పంచుల అధ్యక్షుడు వలగొండ వేణుగోపాలరావు మాట్లాడుతూ కస్బె కట్కూరు గ్రామంలో 82 ఓట్లను తొలగించడానికి రాజకీయ కుట్రగానే భావిస్తున్నామని ఆరోపించారు. ఓట్లు తొలగించిన వారు గ్రామానికి చెందిన వారే, కానీ మరోచోట ఉద్యోగాలు చేసుకుంటున్నారని అన్నారు. కొందరి పార్టీకి ఓట్లు పడడం లేదని కుట్రతోనే 82 ఓట్లను తొలగించడానికి కుట్ర పన్నుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయమై ఆర్డిఓ, తాసిల్దార్ దగ్గరకు వెళ్లిన పట్టించుకునే పాపాన పోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓటు తీసివేయాలంటే ఇంటి సభ్యులు ఫారం 7 ఇస్తే తీసివేయడానికి వీలుంటుందని రాష్ట్రంలో ఎక్కడ బిఎల్ఓ నోటీసులు ఇవ్వడం విడ్డూరంగా ఉందని తెలిపారు. అందర్నీ తొలగించుకుంటూ పోతే మనమే గెలుస్తామని కొందరు నాయకులు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని, ఓట్ల తొలగింపు పై న్యాయపరంగా పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గజభింకార్ రాజన్న, జిల్లా మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, అమర్ రావు, జీవన్, శ్రీపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రాజశేఖర్ గౌడ్ లు ఉన్నారు.

# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్

హుజురాబాద్, డిసెంబర్ 23 ( జనం సాక్షి )
వ్యవసాయంలోనే సాయం ఉందని అలాంటి వ్యవసాయం చేసే ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో రైతులతో కాసేపు మాట్లాడారు,ప్రణవ్ కు రైతులు నాగలిని బహుకరించారు.గతంలో కంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలం నుండి రైతుల సంక్షేమానికి కృషి చేసిందని దాంట్లో భాగంగానే దేశంలో ఏ ప్రభుత్వం చేయనటువంటి విధంగా రైతులకు రుణమాఫీ చేసి వారి రుణాన్ని తీర్చుకుందని,అలాగే సన్న రకాలు వేసిన ప్రతి రైతుకు మద్దతు ధరతో పాటు 500 బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలబడ్డామని,అంతేకాకుండా వచ్చే సంక్రాంతి నుండి గతంలో ఇబ్బడి ముబ్బడిగా ఇచ్చినటువంటి రైతుబంధు నిధులను పక్కదారి పట్టకుండా రైతు భరోసా పేరుతో పక్కగా ఇస్తున్నామని అన్నారు.రైతులకు నాణ్యమైన కరెంట్ ఇచ్చి వారికి బాసటగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు,నాయకులు పాల్గొన్నారు.



# సీఎం కప్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీలకు ఎంపికైన మంథని జె కె ఏ షోటోఖాన్ కరాటే క్రీడాకారులు



మంథని, (జనంసాక్షి) :
పెద్దపల్లి లో ఆదివారం జిల్లా స్థాయి సి.ఎం. కప్ కరాటే సెలెక్షన్స్ నిర్వహించగా మంథని జె కె ఏ షోటోకాన్ కరాటే ఇనిస్ట్రక్టర్ కోంద్ర నాగరాజు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కరాటే పోటీలలో అత్యధిక ప్రతిభను కనబరిచారు. సీనియర్స్ విభాగంలో పైడిపాటి బాబీ వర్మ, బొడ్డేళ్ల ఇంద్రాణి, తంబూరి రోహిత్, గోల్డ్ మెడల్స్, జూనియర్స్ విభాగంలో లో పొట్ల శ్రవణ్ కుమార్, రంగు శ్రీ చరణ్ గోల్డ్ మెడల్స్, క్యాడెట్ విభాగంలో తోట హాసిని, దొంతుల సాయి దివ్య తేజస్విని, బేరా ఆదిత్య తేజ, దుల్గచ్ దేవాన్ష్, గోల్డ్ మెడల్స్, గట్టు నాగచైతన్య, సోలాంకి నివాస్ సిల్వర్ మెడల్స్ గెలుపొందారు. డిసెంబర్ 31 నుండి జనవరి 1,2 తేదీలా వరకు హైదరాబాద్ లో జరగపోయే రాష్ట్ర స్థాయి కరాటే సెలక్షన్స్ కి సెలక్ట్ కావటం జరిగింది. గెలుపొందిన విద్యార్థులను జె కే ఏ సౌత్ జోన్ ఇంచార్జి రాపోలు సుదర్శన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకల బానయ్య గారు, పెద్దపల్లి జిల్లా ఏస్. జి. ఫ్ సెక్రెటరీ కొమురోజు శ్రీనివాస్ , శంకర్ గౌడ్, పెద్దపల్లి జిల్లా కరాటే మాస్టర్స్ అభినందించారు.

# బోధన్ లో అయ్యప్ప ఆరట్టు ఉత్సవం



బోధన్, డిసెంబర్ 23 ( జనంసాక్షి ) :
బోధన్ పట్టణంలో సోమవారం అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్ప ఆరట్టు ఉత్సవం వైభవంగా జరిగింది. బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ అయ్యప్ప స్వామి ఆలయం నుంచి అయ్యప్ప ఆరట్టు మహోత్సవం ఊరేగింపు ప్రారంభమైంది. ఈ ఆరట్టు ఉత్సవాన్ని బోధన్ ఏసిపి శ్రీనివాస్ ప్రారంభించారు. ఆరట్టు ఊరేగింపు రాకాసిపేట్ పురవీధుల గుండా కొనసాగి పసుపు వాగు వద్దకు చేరుకుంది. అయ్యప్ప ఆరట్టు ఉత్సవంలో అయ్యప్ప స్వాములు భక్తి పారవశ్యం తో పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఒకరికోకరు రంగులు చల్లుకుంటూ ఉత్సవం లో పాల్గొన్నారు. అయ్యప్ప నామ స్మరణతో దీక్షా స్వాములు పరవశించారు. పట్టణ శివారులోని పసుపు వాగును పంపానదిగా భావించి అయ్యప్ప స్వామి విగ్రహానికి చక్ర స్నానం చేయించారు. ఈ చక్రస్నానం ఘట్టాన్ని అయ్యప్ప ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ శర్మ నిర్వహించారు. తిరిగి అక్కడ నుండి అయ్యప్ప ఆలయానికి చేరుకొని ఆలయంలో పడిపూజ నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో అయ్యప్ప స్వాములకు భిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకటనారాయణ, అయ్యప్ప సేవా ట్రస్ట్ అధ్యక్షులు శివన్నారాయణ, కోశాధికారి కొయ్యాడ శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో కార్మికుల నిరసన

బోధన్, డిసెంబర్ 23 ( జనంసాక్షి ) :
2015, డిసెంబర్ 23 తేదీన బోధన్ నిజాం చెక్కర ఫ్యాక్టరీనీ అర్ధరాత్రి అక్రమ లే ఆఫ్ చేసి కార్మికులను రోడ్డుపాలు చేసిన చీకటి రోజును పురస్కరించుకొని సోమవారం కార్మికులు ఫ్యాక్టరీ ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, కార్మికులకు రావలసిన తొమ్మిది సంవత్సరాల వేతనాలు ఇప్పించి కార్మికులను కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ నీ ఓపెన్ చేస్తామని కార్మికులను ఆదుకుంటామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు కార్మికుల వేతనాలు ఇప్పించలేదన్నారు. ఇక నైనా కార్మికులకు రావలసిన వేతన బకాయి వేతనాలు ఇప్పించి కార్మికులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ఉపేందర్, నాగుల రవిశంకర్ గౌడ్, బాలకృష్ణ, శ్రీనివాస్, రాంబాబు, బీజేపీ నాయకులు రామరాజు, కార్మిక సంఘం నాయకులు ఈరవేని సత్యనారాయణ, శ్రీధర్, దాస్, భూమయ్యా, శివరాములు, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# ఎస్టీటీవీ మండల శాఖ ఎన్నిక

**బిచ్కుంద డిసెంబర్ (జనంసాక్షి)**
ఎస్టీటీవీ బిచ్కుంద మండల శాఖ కార్యవర్గాన్ని సోమవారం నాడు కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి స్వామి మరియు ముఖ్య అతిథి పీఆర్టీయు రాష్ట్ర బాధ్యులు సంతోష్ రాథోడ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా షేఖ్ ఖయ్యూమ్, అసోసిటేట్ ప్రెసిడెంట్ గా రోటేవార్ సంతోష్, మండల ఉపాధ్యక్షులుగా రవి జాదవ్, షేఖ్ చాంద్ పాషా, ప్రధాన కార్యదర్శిగా టోనేవార్ మారుతి, కోశాధికారిగా షేఖ్ నహీం, సహాయ కార్యదర్శిగా అన్సార్ ఘోరి, సాంకేతిక సలహాదారులుగా నాగనాథ్, ముఖ్య సలహాదారులుగా హరికృష్ణ,సంగమేశ్వర్లు, మండల మహిళా అధ్యక్షురాలిగా సంగీత, మండల మహిళా ప్రధాన కార్యదర్శిగా వినీత, మండల ఉపాధ్యక్షురాలుగా రోజా లను ఎన్నుకున్నారని నిర్వాహకులు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి అందరి సహకారంతో ముందుకు పోతామని తెలియజేశారు. కాగా ఎన్నికైన వారికి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# ఆర్మూర్ లో ఘనంగా క్రిస్మస్ వేడుక..

## ముఖ్య అతిథిగా హాజరైన వినయ్ రెడ్డి



**ఆర్మూర్,డిసెంబర్ 23 ( జనం సాక్షి):**
ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి పాస్టర్స్ భవన్ లో జరిగిన క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆర్మూర్ మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రకాష్ అధ్యక్షతన ఏర్పాట్లు జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి పొద్దుటూరి వినయ్ రెడ్డి పాల్గొన్నారు. ఆర్మూర్ మున్సిపల్ తోపాటు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన సంఘ కాపరుల కుటుంబాలతో కలిసి వినయ్ రెడ్డి క్రిస్మస్ కేక్ కట్ చేశారు.ఆర్మూర్ మండల దైవ జనులు వినయ్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. పాస్టర్ జాన్ వెస్లీ ఆనంద్ పాల్ లు క్రిస్మస్ ప్రత్యేక సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రైస్తవుల సంక్షేమం కోసం పాటుపడుతున్నారన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలో క్రైస్తవులకు అండగా తానున్నానని అన్నివేళలా క్రైస్తవుల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మున్ను, కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**సిరిసిల్ల టౌన్ డిసెంబర్ 23 (జనంసాక్షి)**
సిరిసిల్ల లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ముందస్తుగా క్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. చిన్నారుల వేషధారణలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి,ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆకునూరి వెంకటేష్ మాట్లాడుతూ భిన్నత్వం లో ఏకత్వ గల అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారతదేశమని, సర్వ మతాలను సమానంగా ఆదరిస్తూ దేశం విద్య వైద్యం,కళలు,సంస్కృతి ఇలా అన్ని రంగాల్లో ముందుకు దూసుకు వెళుతూ ప్రగతి పథంలో పయనిస్తుందని,ఇలా ప్రతి పండుగను పాఠశాలల్లో ముందస్తుగా నిర్వహించడం వలన విద్యార్థులకు పూర్తి అవగాహన కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డీన్ గాజుల గణేష్,ఇంచార్జి నీలిమ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వి డి సి ఆధ్వర్యంలో దేవునిపల్లిలో మల్లన్న ఉత్సవాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 (జనం సాక్షి):
కామారెడ్డి జిల్లా కేంద్రంలో దేవునిపల్లిలో విడిసి ఆధ్వర్యంలో మల్లన్న ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. సోమవారం తెల్లవారుజామున అగ్నిగుండాలని శాశ్వతంగా ఏర్పాటు చేసిన అనంతరం పురోహితులు దండకం మధ్య గుడిమెట్ స్వామీజీ ఆజ్ఞ మేరకు భక్తులు అగ్నిగుండంలోంచి నడిచి తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పురోహితులు మల్లికార్జున స్వామి ఆలయంలో అఖండ దీపారాధన,గణపతి పూజ, గౌరీ పూజ స్వస్తి హీ పుణ్యాహవచనం చేశారు. అంగరంగ వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి గొల్ల కేతాలమ్మ మేడాలమ్మ ల కళ్యాణ మహోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో వీడిసి అధ్యక్షులు గూడెల్లి గంగారం, మున్సిపల్ వైస్ చైర్మన్ ఉరుదొండ వనిత, రవి, పోలీస్ కృష్ణాజి రావు, కామారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ ఉరుదొండ నరేష్, మాజీ సర్పంచ్ నిట్టు వెంకట్రావు, సలహాదారులు కుసుమ సిద్దరాములువీడీసీ ఉపాధ్యక్షులు వంగ రాహుల్ కుమార్, నిట్టు లింగారావు, ప్రధాన కార్యదర్శి ద్యావరి నవీన్ కుమార్, కోశాధికారి నాగళ్ళస్వామి, మీసాల నవీను, చాకలి రమేష్, నీలం రాజలింగం, బోడోల్ల రాజేందర్, మీసాల శ్రీను, నందివర్ధన్, గంగాధర్ భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 (జనం సాక్షి):** పెండింగ్ ఫీజు బకాయాలను విడుదల చేయకపోతే ప్రత్యక్ష కార్యాచరణ ప్రకటిస్తామని,టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పర్లపల్లి రవీందర్ అన్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో జహీరాబాద్ పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ కార్యకర్తలకు 2024-26 సంవత్సరాలకు సంబంధించిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి వచ్చినప్పుడే అవినీతి రహిత రాజకీయ వ్యవస్థలు ఏర్పడడం జరుగుతుందని,తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకే దక్కిందని అన్నారు.విజన్ 2020 పేరుతో అన్ని రంగాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆనాడే అందజేసి విద్యారంగంలో పారిశ్రామిక రంగంలో సాఫ్ట్ వేర్ ఎగుమతులలో తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల బలోపేతానికై 10 డిఎస్సీ లను నిర్వహించి 1,50,000 ల మంది ఉపాధ్యాయులను నియమించిన ఘనత టిడిపికే దక్కిందన్నారు. టిడిపి సభ్యత నమోదును గ్రామ గ్రామానికి తీసుకువెళ్లాలని 100 రూపాయల సభ్యత్వాన్ని రెండు సంవత్సరాల కోసం నిర్ణయించడం జరిగిందని,సభ్యత్వం తీసుకున్న వారందరికీ ఐదు లక్షల ప్రమాద బీమా సదుపాయాన్ని కూడా పార్టీ అందజేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల సాధన కోసం టిఎన్ఎస్ఎఫ్ నిరంతర పోరాటం చేస్తుందని తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని అన్నారు,టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విద్యా వ్యతిరేక విధానాల వల్ల ఈ రోజు కళాశాలలో చదువుతున్న విద్యార్థులు అధ్యాపకులు యాజమాన్యాలు తీవ్రమైన ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని, మూడు సంవత్సరాల ఫీజు బకాయలను చెల్లించకపోవడంతో అధ్యాపకులకు వేతనాలు ఇచ్చే పరిస్థితి కూడా రాష్ట్రంలో లేదన్నారు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఫీజు బకాయిలను విడుదల చేస్తానని చెప్పడం జరిగిందని, ఇప్పటివరకు ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేయలేదని అన్నారు,ఫీజు బకాయాలను చెల్లించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు డీజే శివగౌడ్,మోతే రాజిరెడ్డి, సవీందర్ చౌహన్,చౌట గణేష్, మురళి, జహీరాబాద్ పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ ఇంచార్జ్ అంజల్ రెడ్డి,సతీష్,రాజు,సందీప్ లు పాల్గొనడం జరిగింది.

# వైభవంగా శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి ఉత్సవాలు

## మల్లన్న స్వామికి బోనాలు

### ఐదు రోజులపాటు ఉత్సవాలు జరుగుతాయని తెలిపిన యాదవ్ సంఘ సభ్యులు

### తాజా మాజీ సర్పంచ్ మమ్మాయి సంజువ్ యాదవ్

గాంధారి డిసెంబర్ 23 జనంసాక్షి:
మా ఊర్లో కొలువైన శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి గాంధారి మండల కేంద్రంలో ఆలయ ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు, మండల ప్రజానికం హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని యాదవ సంఘం సభ్యులు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం ఉదయం మైల బోనం, ఆదివారం ఉదయం మల్లికార్జున స్వామి ని పల్లకిలో ఊరేగించడం అటుపై సాయంత్రం 6 గంటలకు ఇంటింటికి బోనాలు తీయడం గుడి వద్ద కథ చెప్పడం జరుగుతుందని, సోమవారం ఉదయం మల్లికార్జున స్వామి కళ్యాణ కథ, అగ్నిగుండాల కార్యక్రమం ఉంటుందని మంగళవారం రోజున ఉదయం ఎల్లమ్మ జమదగ్నిలా కళ్యాణం ఒగ్గు కథ ఉంటుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలపడం జరిగింది. సోమవారం నాడు మహా అన్నదాన కార్యక్రమం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసినందుకు దేవుని కృపకు పాత్రులు అయినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ్ కుల సంఘ పెద్దలు, సంఘ సభ్యులు, మహిళలు ఆడపడుచులు, భక్తులు, అందరూ పాల్గొన్నారు.





# ఉత్తమ రైతుకు సన్మానం

మంథని, (జనంసాక్షి) :
జాతీయ రైతు దినోత్సవం, సిద్దిపేట జిల్లా ములుగులోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చర్ యూనివర్సిటీ పదవ వార్షికోత్సవ సందర్భంగా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డా. ప్రొఫెసరు దండా రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆక్స్ ఫార్డ్ యూకే సైనో క్యాప్చర్ చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డా. ప్రొ. ఉమా శంకర్ సాగరం చేతుల మీదుగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన ఉత్తమ రైతు వేముల వెంకటేశ్వర్లు దంపతులను సన్మానించడం జరిగింది. వేముల వెంకటేశ్వర్లు ఈ మధ్యలోనే ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ ఉత్తమ రైతుగా గుర్తింపబడి మిలియనీర్ ఫార్మర్ ఆఫ్ ఇండియా అవార్డు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములో ఇఇఓఆర్ డైరెక్టర్ డా. ఆర్ కె మాతూర్, రిజిస్ట్రార్ ఏ.భగవాన్ లతో పాటు రత్నాపూర్ కేవీకే సైంటిస్ట్ డా.అమనగంటి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## కబడ్డీ జట్టును అభినందిచిన ఎమ్మెల్యే



పిట్లం,డిసెంబర్23,(జనం సాక్షి)
జిల్లా కేంద్రంలో నిర్వహించిన సిఎం కప్ క్రీడా పోటీల్లో,పిట్లం మండల క్రీడాకారులు కబడ్డిలో ప్రథమ స్థానం గెలుపొందినందుకు సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటిలో జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావ్ జట్టుకు శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు. ఈ ఈ సందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరిన్ని క్రీడా పోటీల్లో పాల్గొని,పథకాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరించండి

పెద్ద కొడప్గల్ డిసెంబర్ 23 (జనం సాక్షి):
పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని బేగంపూర్ గ్రామ నాల్గవ వార్డులో మిషన్ భగీరథ త్రాగునీరు రావడం లేదని కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. గతంలో అనేకమార్లు ఆయా శాఖ అధికారులకు తెలిపిన పట్టించుకోలేదని, ఇకనైనా నీటి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దశరథ్, బేగంపూర్ గ్రామస్తులు ఉన్నారు.



# రైతు లేనిదే రాజ్యం లేదు..!

## సింగిల్ విండో కార్యాలయంలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

### మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని, (జనంసాక్షి) :**
రైతు లేనిదే రాజ్యం లేదని...రైతే దేశానికి వెన్నుముక అని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మంథని సింగిల్విండో కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ రైతులు పేరవేన లింగయ్య, కుడుదుల వెంకన్న, మూల పురుషోత్తం రెడ్డి, గుండా పాపారావు, నరేడ్ల ఓదెలు, పెంటరీ రవిలకు శాలువాలు, రైతు కండువాలు కప్పి ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ.. రైతు నారు వేసినప్పటి నుండి పంట చేతికచ్చే వరకు మట్టిలో మట్టయి రేయింబవళ్లు శ్రమిస్తే తప్ప మనం తినే కంచంలోకి అన్నం రాదని, ఈ రోజు ఆరోగ్యంగా కడుపు నిండా అన్నం తింటున్నామంటే అది రైతు వల్లె అని, అలాంటి రైతులు ఆరు నెలలు కష్టపడినా ఫలితం చేతికి దక్కుతుందనే నమ్మకం లేదని, అయినా సరే రైతులు మాత్రం అటు ప్రకృతి మీద, ఇటు ప్రభుత్వం మీద భారం వేసి జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. ఒక వైపు అతివృష్టి, మరో వైపు అనావృష్టి అనునిత్యం రైతులను వెంటాడుతూనే ఉంటాయని, దేశాన్ని రక్షించే జవాన్ కు ఎంత ప్రాముఖ్యత ఉందో... పట్టెడన్నం పెట్టే రైతన్నలకు అంతే ప్రాముఖ్యత ఉందని అన్నారు. అలాంటి అన్నదాతలకు తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని అన్నారు. భారత దేశ 5వ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ జన్మదినమైన డిసెంబర్ 23న రైతు దినోత్సవంగా జరుపుకుంటామని, ఇతను చేసిన అనేక ఉద్యమాల వల్ల జమీందారి చట్టం రద్దయి కౌలు దారి చట్టం అమల్లోకి వచ్చిందని, రైతులకు బ్యాంకు రుణాలు అందించే విధానం అమల్లోకి వచ్చిందని గుర్తు చేశారు. తెలంగాణ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వల్లే ఈ రోజు అనేక మంది రైతులకు రూ.2లక్షల రుణమాఫీ జరిగిందని అన్నారు. అంతేగాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లకు రైతులకు క్వింటాళ్ కు రూ.500 బోనస్ అందిస్తుండటంతో రైతుల్లో ఎనలేని సంతోషం వ్యక్తమవుతుందని అన్నారు. అలాగే రాబోయే సంక్రాంతి నుండి రైతు భరోసా కూడా అమలు కానుందని అన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా మండలంలోని రైతులకు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దేవళ్ల విజయ్ కుమార్, నాయకులు బెజ్జంకి డిగంబర్, సవాయి గణేష్, మంథని శ్రీనివాస్, కాసిపేట బాపు, ఆర్ల నారాయణ, సంఘ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.



## చిన్న మల్లారెడ్డి బాలికల పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 (జనం సాక్షి)
గణిత దినోత్సవం సందర్భంగా సోమవారం చిన్న మల్లారెడ్డి బాలికల పాఠశాలలో గణితమేళా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామానుజన్ గురించి విద్యార్థులకు వివరించి వాళ్ల తయారుచేసిన ఎగ్జిబిట్ అన్నిటికీ బహుమతులు ఇవ్వడం జరిగింది. దీనిలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు చలం మరియు ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు హనుమాన్లు వచ్చి విద్యార్థినులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు నళిని దేవి, విజయ మేడం, స్వప్న మేడం ఈశ్వరి మేడం సంగీత మేడం పాల్గొనడం జరిగింది.



## సోదర భావంతో క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలి

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**పిట్లం,డిసెంబర్23,(జనంసాక్షి)**
మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్లో సోమవారం జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతరావ్ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, నిన్ను నువ్వు ప్రేమించినట్టుగానే పొరుగు వారిని కూడా ప్రేమించమని క్రీస్తు ప్రబోధనల్లో సమస్త అంశాలు సంక్షిప్తమై ఉన్నాయని అన్నారు.తెలంగాణలో సర్వమతాలకు సమాన మైన సంపూర్ణ రక్షణ కల్పించడం ప్రజా ప్రభుత్వ విధానమని ఎమ్మెల్యే గారు చెప్పారు..విద్య, వైద్యం విషయంలో క్రిస్టియన్ మిషనరీలు ప్రభుత్వాలతో పోటీ పడి నిరుపేదలకు సేవలు అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని అభినందించారు.. సమాజ నిర్మాణంలో ఆదర్శవంతులుగా, విద్యార్థినీ విద్యార్థులను ఒక బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దడంలో ఆదర్శంగా నిలబడ్డారని అన్నారు.ఈ పండుగను ప్రభుత్వం అధికారికంగా రాష్ట్రమంతా నిర్వహిస్తోందని గుర్తుచేశారు. దళిత క్రిస్టియన్ల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపడుతుందని చెప్పారు..ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## షరతులు లేకుండా బీడీ కార్మికులకు నాలుగు వేల పెన్షన్ అమలు చేయాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 (జనం సాక్షి)
తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో షరతులు లేకుండా ప్రతి బీడీ కార్మికులకు నాలుగువేల జీవన భృతి ఇవ్వాలని, కామారెడ్డి జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద గల సి ఎస్ ఐ ప్రాంగణంలో సోమవారం బహిరంగ సభ నిర్వహించి, అనంతరం భారీ ప్రదర్శన తో కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షతగా రాజేశ్వర్, వహించగా ఈ యొక్క సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ మాట్లాడుతూ 2023 సంవత్సరంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీడీ కార్మికులకు ఇస్తున్న జీవన భృతి పెన్షన్ 2016 రూపాయల నుండి చేయూత పథకం ద్వారా నాలుగు వేల రూపాయలు పెంచి ఇస్తామని, కొత్తగా దరఖాస్తు చేసుకున్న బీడీ కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చింది, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిపోయినప్పటికీ ఎన్నికల హామీని అమలు చేయకపోవడం కార్మికులను నిరాశపరిచింది ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేయూత పథకం ద్వారా జీవన భృతి పెన్షన్ ప్రతినెల 4 వేల రూపాయల చొప్పున అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కావున చేయూత పథకం ద్వారా బీడీ పరిశ్రమలో గల బీడీలు చుట్టే కార్మికులకు బీడీ ప్యాకర్లకు నెలసరి జీతాల ఉద్యోగులందరికీ చేయూత పథకం ద్వారా ప్రతి ఒక్కరికి పెన్షన్ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం అన్నారు. ఈ డిమాండ్ సాధనకు వేలాది మంది బీడీ కార్మికులతో ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం వరకు వెళ్లి అధికారులకు మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ పెన్షన్ను అమలు చేయకపోతే భవిష్యత్తులో బీడీ కార్మికుల అందరిని ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాట నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటి కామారెడ్డి బీడీ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రకాష్ బాలరాజు పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు జి సురేష్, వీడియో వర్కర్స్ యూనియన్ నాయకులు సాయ గౌడ్, సాయికుమార్, మురళి, గంగారాం, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

### భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి



రామగిరి, (జనంసాక్షి) :
భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కార్డు ఉన్న కార్మికులకు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో మొదటి ప్రాధాన్యతగా ఇండ్లు కేటాయించాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి అన్నారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ...రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కార్మికులు ఇండ్లు లేక ఎందరో ఉన్నారని,ఇల్లు నిర్మించే కార్మికులకే సొంత ఇండ్లు లేక అద్దె ఇండ్లలో ఉండే దుస్థితి ఏర్పడిందన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చే కూలీల వలన సొంత ఊళ్ళలో పని దొరకక వారి కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. భవన కార్మికులు నిర్మించే నిర్మాణాలతో సెస్ ద్వారా వచ్చే ఆదాయాన్ని వినియోగించుకునే రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల బాగోగులు చూసుకోవాలన్నారు. ఇల్లు కట్టుకోవడానికి సొంత భూమి ఉన్న నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు.

## జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా కృష్ణవేణి విద్యార్థుల ర్యాలీ



రామగిరి, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గల కృష్ణవేణీ టాలెంట్ స్కూల్ లో భారత దేశ 5వ ప్రధాని స్వర్గీయ చౌదరి చరణ్ సింగ్ 123 వ జన్మదిన పురస్కరించుకుని జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ముత్తారం మండలం లోని లక్కారం, మచ్చుపేట, రామగిరి మండలం లోని బేగంపేట గ్రామాలలో విద్యార్థిని, విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కృష్ణవేణి విద్యార్థులు రైతులు చేసే కష్టం గురించి, రైతులు దేశానికి వెన్నుముక లాంటి వారు అని, వారు లేకపోతే మన పరిస్థితి ఎలా ఉంటుందో, వారు సాగు చేసే వివిధ రకాల పంటల గురించి చాలా బాగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల. తిరుపతి రెడ్డి , ప్రిన్సిపాల్ బర్ల. శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ లు అత్తే చంద్రమౌళి, మేడగొని. సతీష్, మాజీ ఎంపిటిసి పంజాల కుమార స్వామి, పాఠశాల డైరెక్టర్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఎడపల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసిపి

**ఎడపల్లి, డిసెంబర్ 23 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి పోలీస్ స్టేషన్ ను సోమవారం బోధన్ ఎసిపి శ్రీనివాస్ తనిఖీ నిర్వహించారు. అందులో భాగంగా రికార్డ్స్ పరిశీలించి సిబ్బంది విధులకు సంబంధించి సూచనలు చేశారు. ఫిర్యాదు దారులతో మర్యాదగా వ్యవహరించడంతో పాటు క్రమశిక్షణతో వ్యవహరించా లని, కొత్తగా విధుల్లో చేరిన సిబ్బంది అంకిత భావంతో పని చేయా లని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విజయ్ బాబు, ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# దేశానికి పీవీ చేసిన సేవలు మరువలేనివి

- ఆర్థిక సంస్కరణలకు ఆద్యం పోసిన మేధావి పీవీ
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్



హుజురాబాద్, డిసెంబర్ 23 ( జనంసాక్షి) :
క్లిష్ట పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి,టెక్నాలజీ,మొబైల్ రంగంలో ప్రైవేటీకరణ చేసి దేశంలో వినూత్న మార్పు తీసుకొచ్చి దేశం అభివృద్ధి విషయంలో ఇతర దేశాలకు పోటి పడేలా చేసిన వ్యక్తి పీవీ నరసింహారావు అని ఆయన తీసుకున్న నిర్ణయాలే దేశానికి పునదిరాళ్ళుగా మారాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం పీవీ 20వ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ... బహుభాషా కోవిదుడుగా పేరుగాంచి కార్యకర్త స్థాయి నుండి ప్రధాని వరకు పనిచేసి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారని అన్నారు.విద్యా వ్యవస్థలో నవోదయ పాఠశాలను నెలకొల్పి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తోడ్పాడని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గణిత ఉపాధ్యాయుల కొరత..

## ఆపద్బాంధవుడిగా మారిన గణిత ఉపాధ్యాయుడు

**బిచ్కుంద డిసెంబర్ 23 (జనంసాక్షి) :**
కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని బిచ్కుంద మండలంలో ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుల కొరత ఉంది. గతంలో గణిత శాస్త్ర ఉపాధ్యాయుల కొరత బాగానే ఉన్నా ఈమధ్యనే ఆ సమస్యకు చెక్ పడింది. గతంలో, ప్రస్తుతం గణిత ఉపాధ్యాయుల ఆ కొరతను తీర్చడానికి శేఖ్ అహ్మద్ అనే ఈ ఎస్జీటీ ఉపాధ్యాయుడు ఎప్పుడూ ముందు వరుసలో ఉంటున్నాడు. కాగా ఇతను ఇప్పటి వరకు తన 14 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తిలో దాదాపు 80 శాతం సమయం విషయ నిపుణుల కొరతగల ఉన్నత పాఠశాల్లో భోదించడానికే వెచ్చించడం జరిగింది. అయితే ఇందులో 4 సంవత్సరాలు రెగ్యులర్ నియమిత ఉపాధ్యాయునిగా బోధిస్తే 5 సంవత్సరాలు సర్దుబాటుపై ఉన్నత పాఠశాలల్లో బోధించడం విశేషం. అంతేగాకుండా గణితశాస్త్రంలో పట్టు బిగించిన ఈ ఉపాధ్యాయుడు సబ్జెక్టు కొరతను ఎదుర్కొని సమయానుసారంగా వివిధ సందర్భాలలో జీవశాస్త్రం, తెలుగు, ఆంగ్లం మరియు భౌతిక శాస్త్రం పాఠాలను సైతం బోధించడం జరిగింది. గణిత శాస్త్రమును తెలుగు ఉర్దూ ఆంగ్లం లలో బోధించడం విశేషం. ఈయన బోధించిన అనేక సందర్భాల్లో 90 శాతం 100 శాతం ఫలితాలు సాధించడం గమనార్హం. సదరు ఈ ఉపాధ్యాయుడికి మండల ప్రజలతో పాటు తోటి ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు అభినందనలు తెలుపుతున్నారు.

# అయ్యప్ప అనుగ్రహం అందరి పైన ఉండాలి

## మహా పడిపూజలో భాగం కావడం చాలా ఆనందంగా ఉంది

## శ్రీపాద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు

మంథని, (జనంసాక్షి) :
కలియుగ ప్రత్యక్ష దైవం అయ్యప్ప స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజల పైన ఉండాలని, అయ్యప్ప స్వామి మహా పడిపూజలో భాగం కావడం చాలా ఆనందంగా ఉందని తెలంగాణ ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరుడు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు పేర్కొన్నారు. ఆదివారం రాత్రి పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో ప్రముఖ దేవాలయమైన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన మహా పడిపూజకు ముఖ్యఅతిథిగా శ్రీనుబాబు పాల్గొన్నారు. మహా పడి పూజను అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ సభ్యులు సంజీవ్ నంబూద్రి అయ్యగారు ఘనంగా నిర్వహించారు.





# అనుమతి లేని పాఠశాలలు వెంటనే రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ

**జుక్కల్ డిసెంబర్ 23(జనంసాక్షి):**
కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలో గల పెద్ద గుల్ల గ్రామంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుపుతున్న ప్రైవేట్ పాఠశాలను వెంటనే మూసివేయాలంటూ తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ పలుమార్లు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని, కనీసం ప్రజావాణి కార్యక్రమం ద్వారానైనా అధికారులు స్పందించి ఇట్టి ప్రైవేట్ పాఠశాలను మూసివేసి యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అజయ్, ఫిర్దోస్ మరియు పలువురు విద్యార్థినేతలు,తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ జడ్పిటిసి,అధికారులు



నాగిరెడ్డిపేట,డిసెంబర్ 23 జనంసాక్షి
మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్గా విధులు నిర్వహిస్తున్న సాయి ప్రకాష్ వివాహ వేడుకల్లో మండల మాజీ జడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి,మాజీ ఎంపీఓ శ్రీనివాస్,ఎల్లారెడ్డి ఎంపీఓ ప్రకాష్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు వధూవరులను ఆశీర్వదించి ఆయురారోగ్యాలతో పిల్ల పాపలతో 100 సంవత్సరాలు కలిసి మెలిసి సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని దీవించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు మల్లికార్జున్,తిరుపతి,సంతోష్ కుమార్,కార్తీక్,సరేందర్,ప్రదీప్ కుమార్ మరియు వివిధ కార్యదర్శులు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ధనుంజయ్,ఎల్లారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ నునుగొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పివికి నివాళులు అర్పించిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని, (జనంసాక్షి) :
తెలంగాణ బిడ్డ, బహు భాషాకోవిదుడు, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా సోమవారం పివి జ్ఞానభూమి వద్ద రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. సరళీకృత ఆర్థిక విధానాలతో సంస్కరణలకు బీజం వేసి దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చిన దార్శనికుడని పీవీ అని మంత్రి శ్రీధర్ బాబు కొనియాడారు.

# ప్రభుత్వ న్యాయవాదులకు సన్మానం

బోధన్, డిసెంబర్ 23 ( జనంసాక్షి ) :
ఇటీవల బోధన్ కోర్టులకు ప్రభుత్వ న్యాయవాదులగా నియమిచబడిన మహమ్మద్ గౌసుద్దీన్, బొగ్గుల రవీందర్ లను సహచర న్యాయవాదులు సోమవారం ఘనంగా సన్మానించారు. శాలువా పులమాలలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ప్రభుత్వ న్యాయవాదులగా నియామకం పొందిన సందర్భంలో వారికి బోధన్ న్యాయవాదులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధన్ బార్ అసోసియేషన్ కార్యదర్శి కోటేశ్వరరావు, న్యాయవాదులు వి.ఆర్ దేశాయ్, వివిఎం.సుధాకర్, అద్దూరి శ్రీనివాస్, సి హెచ్.వి హన్మంతరావు, బాణోత్ రమేష్, టి. శంకర్, అజయ్, జి.రవీందర్, ధర్మయ్య, కల్యాణి, రాఘవేంద్రర్, ఫెరోజ్, వసీం, సత్యనారాయణ, గంగాధర్



గౌడ్, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.



# సినిమా హీరోలు, సినిమా రంగం తప్పులను సరిదిద్దుకోవాలి తప్ప పెంచుకోకూడదు

## ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్



కరీంనగర్ ప్రతినిధి, డిసెంబర్ 23 (జనంసాక్షి) సినిమా హీరోలు, సినిమా రంగం తప్పులను సరిదిద్దుకోవాలి తప్ప పెంచుకోకూడదని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ సోమవారం విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో అన్నారు. పుష్ప 2 సినిమా హీరో అల్లు అర్జున్ విషయంలో టిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు వాస్తవలను పక్కనపెట్టి పోలీసులను, ప్రభుత్వాన్ని నిందించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రాథమిక దర్యాప్తు జరిగిన తర్వాత ఏ 11 ముద్దాయి గా ఉన్న అల్లు అర్జున్ ను పోలీసులు అరెస్టు చేసినప్పుడు న్యాయవాదులు కోర్టులో చెప్పే విషయాలను ఈ రెండు పార్టీల నాయకులు ప్రజాక్షేత్రంలో చర్చించినారని అన్నారు. జరిగిన తప్పు ను ఒప్పుకొని సమస్య ను పరిష్కరించుకోవాల్సింది పోయి అల్లు అర్జున్ ఈ రెండు పార్టీల మద్దతు చూసుకొని ఏకంగా ప్రెస్ మీట్ ద్వారా తనది అసలు తప్పే లేదని సమర్థించుకునే ప్రయత్నం వలన ఈ రోజు మొత్తం వ్యవహారాన్ని అంతా పోలీసులు వీడియో రూపంలో, ఆధారాలతో సహా బహిర్గతం చేసినారని తెలిపారు. సినిమా హీరోలు, సినిమా రంగమంతా గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే సినిమా అనేది ఒక ఎంటర్ టైన్మెంట్ , వ్యాపారం అంతేగాని నిజ జీవితం కాదన్నారు. ఏదైనా తప్పు జరిగినప్పుడు వెంటనే సర్దిద్దుకునే ప్రయత్నం చేయాలి తప్ప అహంకార ప్రదర్శన మంచిది కాదన్నారు. ఈ వ్యవహారాన్ని అంత వెనకేసుకు వస్తున్న బిజెపి కేంద్రమంత్రుల వ్యవహారం ఏమాత్రం కూడా బాగాలేదన్నారు. ప్రజలు కూడా ఎంటర్ టైన్మెంట్ కొరకు సినిమాలు చూడాలి తప్ప, హీరోలకు ఫ్యాన్స్ అయిపోయి సమస్యలు కొని తెచ్చుకోవద్దని సూచించారు. సినిమా హీరోలు ప్రజాక్షేమం కోరుకోవాలి తప్ప వారి వలన కొత్త సమస్యలు తీసుకురాకూడదన్నారు. అటువంటప్పుడు చట్టం తన పని తాను చేస్తదని గ్రహించాలన్నారు. ఈ వ్యవహారాన్ని వెనకేసుకొస్తున్న కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ పునర్ ఆలోచించుకోవాలనీ అన్నారు.

## మోడల్ స్కూల్‌కు వాటర్ ప్లాంట్‌ను అందజేసిన వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్



**చిగురుమామిడి, డిసెంబర్23(జనంసాక్షి)**

చిగురుమామిడి మండల చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థుల కోసం వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 1,05,000 విలువైన వాటర్ ప్లాంట్‌ను మోడల్ స్కూల్లో ఏర్పాటుచేసి సోమవారం ప్రారంభించారు. ఎన్ఆర్ఐ పన్యాల నాగార్జున రెడ్డి అధ్యక్షతన పని చేస్తున్న ఈ సంఘం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ వాటర్ ప్లాంట్‌ను హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పన అవసరాన్ని గుర్తించి వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ ముందుకు వచ్చిందని కొనియాడారు. ప్రతి విద్యార్థి మొదట క్రమశిక్షణను అలవర్చుకోవాలన్నారు. క్రమశిక్షణ వలన విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పావని, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్, వాషింగ్టన్ తెలంగాణ అసోసియేషన్ ప్రతినిధి పన్యాల రాజశేఖర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సాంబారి బాబు, పూదరి వేణుగోపాల్ గౌడ్, ఎనగందుల లక్ష్మణ్, బోయిని వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## బాన్సువాడ వింజమూరు సూపర్ లగ్జరీకు అనూహ్య స్పందన

బాన్సువాడ డిసెంబర్ (జనంసాక్షి)

కామారెడ్డి జిల్లా బాన్సువాడ డివిజన్ కేంద్రం నుండి వింజమూరు కు గత రెండు నెలల క్రితం మొదలైన బాన్సువాడ ఆర్టీసీ డీపో సూపర్ లగ్జరీ సర్వీస్కు ప్రయాణికుల నుండి మంచి స్పందన లభిస్తుంది. అలాగే ఈ లగ్జరీ బస్సు బాన్సువాడ, నిజామాబాద్, కామారెడ్డి, హైదరాబాద్, మల్లేపల్లి, మాచర్ల, కారంపూడి, ఇపురు, వినుకొండ, దర్సి, పొదిలి, కనిగిరి, పామూరు మరియు వింజమూరు వరకు ఉందని డిపో మేనేజర్ సరితా దేవి పేర్కొన్నారు. ప్రతీరోజూ మధ్యాహ్నం 1.30 లకు బయలుదేరే ఈ బస్సు కోసం ప్రయాణికులు ఈ సర్వీస్ కు రిజర్వేషన్ కూడా చేసుకోవచ్చని డిపో మేనేజర్ సరితా దేవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎల్ రామ్, ఏడీసీ లింగం, డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్ ఏజీ గౌడ్, కార్గో ఇంచార్జి ఇర్ఫాన్, బస్ పాస్ కౌంటర్ ఇంచార్జీ ఎస్ రాము మరియు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ రైతు దినోత్సవం..

**పలువురుని సన్మానించిన దాసరి గంగ నర్సయ్య**

ఇబ్రహీంపట్నం , డిసెంబర్ 24 ,(జనం సాక్షి) మండలంలోని ఎర్దండి గ్రామంలో జాతీయ రైతు దినోత్సవన్ని గ్రామ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామ ఆదర్శ రైతు అయిన బాసెట్టి రాజన్న ని , రైతు దినోత్సవ కార్యక్రమాన్ని ఆలోచన చేసి నిర్వహించిన గ్రామ యువకుడు పుప్పాల రాజకుమార్ లను డాక్టర్ దాసరి గంగ నరసయ్య ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు బసెట్టి గణేష్ , దాసరి రాజేందర్ , బెళ్ళల నరేష్ , బసేట్టి రమేష్ , బాసేట్టి గంగారెడ్డి, బర్లపాటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## మా గ్రామాలను విలీనం చేయద్దంటూ గ్రామస్తుల ధర్నా



కరీంనగర్ ప్రతినిధి, డిసెంబర్ 23 (జనంసాక్షి): కరీంనగర్ కార్పొరేషన్ లో పక్కనున్న గ్రామాలను విలీనం చేయవద్దని బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు సోమవారం కరీంనగర్ సిరిసిల్ల ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. కొత్తపల్లి మండలం లోని చింతకుంట గ్రామాన్ని కరీంనగర్ కార్పొరేషన్ లో కలపడానికి తక్షణమే నిలిపివేయాలని కోరుతూ ఎస్సారెస్పీ కాలువ బ్రిడ్జి వద్ద ఉపాధి హామీ కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున రాస్తారోకో ధర్నా చేశారు. ఈ సందర్భంగా భూక్యా తిరుపతి నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా గ్రామ సభ నిర్వహించకుండా ఏకపక్షంగా దొడ్డి దారిలో కరీంనగర్ కార్పొరేషన్ లో విలీనం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ లో విలీనం కావడం వల్ల ఉపాధి హామీ కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని, దాదాపు వేయి కుటుంబాలు రోడ్డు మీద పడే పరిస్థితి నెలకొందన్నారు. ఇంటి పన్ను అభివృద్ధి విషయంలో కూడా పూర్తిగా వెనుకబడి అభివృద్ధి కుంటుపడుతుం దని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యులు భూమి కొనలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రజలకు ఇబ్బంది తప్ప కరీంనగర్ మున్సిపల్ తో కలవడం వల్ల జరిగే లాభం ఏమీ లేదన్నారు. గ్రామ పంచాయతీ ఉండటం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు అభివృద్ధి చేయడానికి దోహదపడుతుందని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ విలీన ప్రక్రియను ఆపివేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. చింతకుంట గ్రామంలో వేలాదిమంది ప్రజలు జీవనోపాధి లేఖ ఉపాధి హామీ పథకమే జీవన ఆధారంగా కుటుంబ పోషణ కోసం ఉపాధి హామీ కార్మికులుగా పనిచేసుకుంటూ జీవిస్తున్న ప్రజల నోట్లో మట్టి కోట్టోద్దన్నారు. ప్రభుత్వ వైఖరి మార్చుకోకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువ మోర్చా అధ్యక్షులు రేణయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రేణిగుంట రాజు, రైతు సంఘం అధ్యక్షులు శంకరయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సోమిరెడ్డి లచ్చిరెడ్డి, సోషల్ వర్కర్స్ కరుణాకర్, బీఆర్ఎస్ నాయకులు చెట్టుపల్లి నరేందర్, తిరుపతి గౌడ్ , వాజిద్, రైస్, అంజయ్య, ఎల్లయ్య, మల్లయ్య, చింతకుంట గ్రామ ప్రజలు, ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పర్స రాజు కుటుంబాన్ని పరామర్శించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి



**ముస్తాబాద్ డిసెంబర్ 23 (జనంసాక్షి):** ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో నిరుపేద దళితుడు పర్స రాజు అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేయడం జరిగింది. ఈ కుటుంబాన్ని అన్నివేళలా ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమములో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు, బీసీ సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్ ,మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ఎదునూరి భానుచందర్ మాజీ కో ఆప్షన్ సభ్యులు షాదుల్ పాప ,కొండాపూర్ మాజీ సర్పంచ్ యారాటి కర్ణాకర్ , సడిమేల బాలయ్య సీనియర్ నాయకులు ముద్దం రాజు, మామిండ్ల ఆంజనేయులు, తలారీ నర్సయ్య, మచ్చ కొండయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల దుస్తులతో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన



సిరిసిల్ల టౌన్, డిసెంబర్ 23 (జనంసాక్షి) :

సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలంటూ చేస్తున్న దీక్ష సోమవారం 14వ రోజుకు చేరుకుంది. దీక్షలో భాగంగా కలెక్టర్ ఆఫీస్ గేటు ఆర్చి వద్ద ఉద్యోగు లందరూ నల్ల దుస్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సమగ్ర శిక్షను విద్యాశాఖలో విలీనం చేసి, ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ముస్తాబాద్ డిటిఎఫ్ మండల బాధ్యులు బాదవేణి అంజయ్య వీరి దీక్షకు సంఘీభావం తెలిపి, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అన్ని విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకలు

ముస్తాబాద్ డిసెంబర్ 23 (జనంసాక్షి)

ముస్తాబాద్ మండలం కేంద్రం లో ముందస్తుగా క్రిస్మస్ వేడుకలను తాసిల్దార్ ఆర్ సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తుందని ప్రపంచవ్యాప్తంగా ప్రాంతాల కతీతంగా దేవుడు ఒక్కడే అనే నిదానంతోని ఏ మతానికి చెందిన వారైనా ఎవరైనా లోక కళ్యాణం కోసమే ప్రేమ అనురాగాలతోటే ఏసుక్రీస్తు సన్నిధిలో క్రిస్మస్ వేడుకలను జరుపుకోవడం శుభప్రదం అన్నారు. యెహోవా సాటి మనిషిని ప్రేమించాలి సాటివారికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల అభివృద్ధి అధికారి బీరయ్య, పాస్టర్స్ కృష్ణంరాజు, వివిధ గ్రామాల క్రైస్తవ పాస్టర్లు మండల పాల్గొన్నారు.



### ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

# ఉచిత ఆరోగ్య శిబిరాలు..

**సుమారు 300 మందికి ఆరోగ్య పరీక్షలు.**

**ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ...**





**గంభీరావుపేట డిసెంబర్ 23 (జనంసాక్షి):** సోమవారం రోజున గంభీరావుపేట్ మండలం లింగాన్నపేట(ఎర్రషేలక తండా)లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, అశ్వినీ, హాస్పిటల్ వారి సహకారంతో, ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిధిగా హజారై ప్రారంభించిన జిల్లా ఎస్పీ, అఖిల్ మహాజన్ ఐపీఎస్. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రానికి సుదూర ప్రాంతాల్లో ఉండే ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని వారికి సత్వరమే వైద్యం సేవలు అందించడమే లక్ష్యంగా ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేసి నిపుణులు అయిన డాక్టర్ల బృందం ఆధ్వర్యంలో కంటి, దంత, గైనకాలజిస్ట్, న్యూరో, జనరల్ ఫిజీషియన్, జనరల్ సర్జన్ , అర్థోపెడిక్, పిల్లల వైద్య నిపుణులు, ఊపిరితిత్తుల వైద్య నిపుణులు ముందుగా వైద్య పరీక్షలు నిర్వహించి, అనంతరం చికిత్సలు అందించడాం జరిగిందని,ఆరోగ్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి మెరుగైన చికిత్స కోసం పెద్ద ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు పోలీస్ సేవలు మరింత దగ్గర అవ్వడానికి పోలీస్ ఉన్నది ప్రజా భద్రత కోసమే అనే నమ్మకం కలగడం కోరకు కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా వివిధ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అందులో భాగంగా గతంలో వీర్నపల్లి,రుద్రంగి మండల పరిధిలోని వివిధ గ్రామాల యువతకు స్పోర్ట్స్ కిట్స్ ,ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఎన్నో సౌకర్యాలు మెరుగు పడ్డాయని తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను చక్కగా చదివించుకుని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత చెడు మార్గాల వైపు మరలకుండా చూసుకునే బాధ్యత తల్లిదండ్రుల మీద ఉందని, గంజాయి అలవాటు పడిన వారి వివరాలు అందించాలని వారికి నిపుణులు అయిన వైద్య నిపుణుల చేత కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి సహకరించి బారి ఎత్తున పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేపించుకున్న ప్రజలను అభినందించిన జిల్లా ఎస్పీ ఉచిత మెగా వైద్య శిబిరానికి పిలువగానే వచ్చిన ఎల్లారెడ్డిపేట్ అశ్విని హాస్పిటల్ వైద్య బృందానికి జిల్లా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్.ఐ శ్రీకాంత్, వైద్య నిపుణులు, గ్రామ ప్రజలు , సిబ్బంది పాల్గొన్నారు.



### పొలాన్ని,పాడి కేంద్రాన్ని సందర్శించిన

# ప్రగతి విద్యార్థులు


**రాయికల్ డిసెంబర్ 23 (జనంసాక్షి):** క్షేత్ర పర్యటన మరియు జాతీయ రైతు దినోత్సవం లో భాగంగా, రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు కలిసి మైతాపూర్ గ్రామంలోని పొలాన్ని, రాయికల్ పట్టణ కేంద్రంలోని కొయ్యడి మహిపాల్ కు చెందిన పాడి కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భనలో మైతాపూర్ గ్రామంలో రైతులు, విద్యార్థులకు పంటల సాగు పద్ధతులు,కొత్త సాంకేతిక పద్ధతులు మరియు పాడి పద్ధతులపై ప్రాముఖ్యత గురించి వివరాలు తెలిపారు. విద్యార్థులు రైతులను వ్యవసాయానికి సంబంధించిన కొన్ని ప్రశ్నలు అడిగి జవాబులు తెలుసుకున్నారు. పొలాల్లో సేంద్రీయ ఎరువుల ఉపయోగం,నీటి సంరక్షణ పద్ధతులు, మరియు మెరుగైన సాగు విధానాలపై ఆచరణాత్మక అవగాహన కల్పించారు. అనంతరం కొయ్యడి మహిపాల్ పాడి కేంద్రంలో పశువుల ఆరోగ్య నిర్వహణ,పశుగ్రాసాల పెంపకం, మరియు పాల ఉత్పత్తి తదితర అంశాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాడు. ఈ సందర్భన విద్యార్థులకు ప్రత్యక్షంగా చూసిన అనుభూతి కలిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ క్షేత్ర పర్యటన ద్వారా విద్యార్థులలో ప్రత్యక్షంగా చూసిన అనుభూతిని కలిగించవచ్చని, ఇలాంటి పర్యటన విద్యార్థుల అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నిఖిల్ కుమార్, రైతులు కొయ్యడి మహిపాల్ రెడ్డి,ఏనుగుల అంజన్న, శివ నీతి గంగారెడ్డి, గోవిందుల రాజన్న,మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## అక్రమ కట్టడం పై ప్రజావాణిలో కలెక్టర్‌కి ఫిర్యాదు

### రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము

జమ్మికుంట, డిసెంబర్ 23 (జనం సాక్షి):
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 28వ వార్డు ఎంప్లాయిస్ కాలనీలో అక్రమ నిర్మాణం చేస్తున్నారని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం రాము మాట్లాడుతూ ఎంప్లాయిస్ ఎంప్లాయిస్ కాలనీలో కందికట్ల సంధ్య వైఫ్ ఆఫ్ మధుసూదన్ హౌస్ నెంబర్ 7-4-17/2 గల ఇంటి యజమాని అక్రమంగా ఇల్లు కడుతున్నాడని నూతన మున్సిపల్ చట్టం నిబంధనలను పాటించకుండా మున్సిపల్ ఆదాయానికి గండికోడుతూ రాజకీయ నాయకుల అండదండలతో మమ్ములను ఎవరు అడిగే వారు లేరనే ధీమాతో మున్సిపాలిటీ ఆఫీస్ నుండి సాధారణ గృహ నిర్మాణానికి అనుమతులు తీసుకుని టౌన్ ప్లానింగ్ నిబంధనలకు విరుద్ధంగా తన ఇష్టం వచ్చిన తీరుగా ఎలాంటి అనుమతులు లేకుండా పై అంతస్తు నిర్మిస్తున్నారని సోమవారం జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశానన్నారు. ఈ అక్రమ కట్టడంపై తక్షణమే హైడ్రా కమిషన్ నిబంధనలు అమలు చేయాలని కలెక్టర్ ని కోరానన్నారు.




## విద్యార్థుల భవిష్యత్ పై అవగాహన సధస్సు..



**ముత్తారం డిసెంబర్ 23 (జనంసాక్షి)** ముత్తారం మండలం ధర్యాపూర్ ఆదర్శ పాఠశాలలో ఇండియ లిటరసీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సోమవారం రోజున విద్యార్థులకు భవిష్యత్ లో ఎలా చదువులి ఎలా జాబ్ సాధించాలనే అంశం తోపాటువిద్యార్థులకు పదవ తరగతి తరువాత వివిధ కోర్సులు,విద్య అవకాశాలు గురించి అవగాహన కోట కిషోర్ బాబు కల్పించారు. అదేవిధంగా విద్యార్థులు వారి ఆసక్తి కి అనుగుణంగా భవిష్యత్‌ను ఎంచుకునేందుకు సైకో మెట్రిక్ టేస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి తరువాత ఏమిటి అనే సందేహంతో ఉన్న ప్రతి విద్యార్థి కి ఒక దిశ నిర్దేశం చేసేలా విద్యార్థులకు కోర్సులు గురించి తెలియ చేయడమే కాకుండా విద్యార్థులు కు ఎప్పుడు అందుబాటు ఉండేందుకు డిజిటల్ రిసోర్స్ అయిన చాట్ బొట్ నంబర్,హెల్ప్ లైన్ నంబర్ , వెబ్సైట్ ఉప యోగించి భవిష్యత్ పై మరింత అవగాహన పెంచుకోవడానికి ఈ సధస్సు ఎంతో ఉపయోగకరంగా ఉంది అని తెలిపినారు. విద్యార్థులకు ఉన్నత విద్య విధానం భవిష్యత్ పైన అవగాహన నిర్వహించిన ఇండియా లిటరసీ ప్రాజెక్టు సభ్యులను అభినందిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్ ను సన్మానించిన ఫ్యాక్స్ చైర్మన్



**రుద్రంగి డిసెంబర్ 23 (జనంసాక్షి)** రుద్రంగి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లూరి సంతోష్ రెడ్డిని సోమవారం చందుర్తి సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, రుద్రంగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు శ్రీనివాస్ లు శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా తిప్పని శ్రీనివాస్ మాట్లాడుతూ... చిరకాల మిత్రుడు అల్లూరి సంతోష్ రెడ్డికి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి లభించినందుకు సంతోషదాయకమని మునుముందు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. డైరెక్టర్ అల్లూరి సంతోష్ రెడ్డి మాట్లాడుతూ... రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న కమిటీ దృష్టికి తీసుకొస్తే చైర్మన్ చేలుకల తిరుపతి తో కలిసి అధికారుల, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామన్నారు.

## ఎన్ హెచ్ నిర్మాణానికి సేకరించిన భూముల్లో పంటల సాగు వద్దు..








**ముత్తారం డిసెంబర్ 23(జనంసాక్షి)** మంచిర్యాల నుండి వరంగల్ జాతీయ రహదారి నిర్మాణ పనులు ప్రారంభమవు తాయని, ఈ ప్రాజెక్టు కింద సేకరించిన భూముల్లో రైతులు యాసంగి పంటలు సాగు చేయవద్దని ముత్తారం మండల రెవిన్యూ అధికారులు సీనియర్ అసిస్టెంట్ భవానీ ప్రసాద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీధర్,రాజబాబు రైతులకు సూచించారు. సోమవారం రోజున ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో జాతీయ రహదారి నిర్మాణంలో భూసేకరణ కింద భూమి కోల్పోతున్న ప్రస్తుత యాసంగి పంట సాగు చేయడానికి వీలులేకుండా అధికారులు ఇరువైపులా ట్రెంచ్ ద్వారా హద్దులను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ భూముల్లో ఎటువంటి పంటలు వేయవద్దని తొందరలోనే జాతీయ రహదారి నిర్మాణ పనులు పారంభమవుతాయని ఈ భూములలో పంట వేస్తే ఎటువంటి నష్టపరిహారం చెల్లించడం జరగదని రైతులకు తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కారించాలి

## - అదనపు కలెక్టర్ డి.వేణు



పెద్దపల్లి,డిసెంబర్ 23(జనంసాక్షి) :
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులకు తెలిపారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల దరఖాస్తులను స్వీకరించారు.మంథని పట్టణానికి చెందిన ఏ. శంకర్ గౌడ్ మంథని గీత పారిశ్రామిక సహకార సంఘం పరిధిలోని కే.శంకర్ గౌడ్ అనుమతి లేకుండా ఈత తాటి చెట్లను గీస్తున్నారని, ఇతనిపై ఫిర్యాదు చేసిన ప్పటికీ సీఐ అధికారి ఎటువంటి చర్యలు తీసుకోలేదని, సంబంధిత అధికారిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకుని గీత కార్మికులు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా అబ్కారీ శాఖ అధికారి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.రామగుండం 6వ డివిజన్ కు చెందిన ఎం.లక్ష్మన్ వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ధర్మారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బి.సంతోష్ నాయక్ తనకు కార్పొరేషన్ ద్వారా టీ స్టాల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, నాయందు దయ తలిచి దానికి సంబంధించిన డబ్బులు త్వరగా వచ్చేటట్లు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారికి రాస్తూ విచారించి వెంటనే చర్యలు చేపట్టాలని అదుపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిక్షయ్ శిబిర్

- క్షయ రహిత తురకల మద్దికుంట గ్రామమే లక్ష్యం
- చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి

**పెద్దపల్లి,డిసెంబర్ 23(జనంసాక్షి) :**
క్షయ రహిత సమాజాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని దేశంలో 324 జిల్లాల్లో నిర్వహిస్తుందని అందులో పెద్దపల్లి జిల్లా ఉందని దానిని పెద్దపల్లి జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని పెద్దపల్లి జిల్లా టిబి సీనియర్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి తెలిపారు. పెద్దపల్లి మండలం రాగినీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని తురకల మద్దికుంట లో సోమవారం నిక్షయ్ శిబర్ అవగాహన సదస్సులో పేర్కొన్నారు. పెద్దపల్లి మండలం తురకల మద్దికుంట గ్రామంలో ప్రభుత్వం నిక్షయ్ శిబిర్ 100 రోజుల పథకం లో భాగంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి ఆదేశాల మేరకు జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కె వి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో లో క్షయ శిబిరాన్ని నిర్వహించాం అన్నారు.దీర్ఘకాలిక వ్యాధిగ్రహస్తుల లో 178 మందికి స్క్రీనింగ్ పరీక్షలు, 37 మంది కపం పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో డి పి ఎం కె ప్రభాకర్,ఎం ఎల్ హెచ్ పి సుస్మిత, ఏఎన్ఎం లక్ష్మి ఆశలు,తిరుమల, సునీత, రాధ,అరుణ మరియు గ్రామస్తులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పేదింటి ఇల్లు అగ్నికి ఆహుతి

**బొంపల్లి గ్రామంలో షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైన ఇల్లు**

పెద్దపల్లి,డిసెంబర్ 23(జనంసాక్షి) :
పెద్దపల్లి మండలం బొంపల్లి గ్రామంలో సోమవారం ఓల్లపు రాజమ్మ అనే నిరుపేద వృద్ధురాలి ఇల్లు కరెంటు ద్వారా షర్ట్ సర్క్యూట్ తో ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోవడం జరిగింది. ఒళ్లపు రాజమ్మ కి ఇద్దరు పిల్లలు ఆమె భర్త దాదాపు 15 సంవత్సరాల క్రితం చనిపోగా పెద్ద దిక్కు కోల్పోయిన. ఆమె రోజు కూలి పనులు చేసుకుని బతుకుతుంది. అదే విధంగా ఈరోజు ఆమె పనికి పోయిన తర్వాత సుమారు 9:30 ప్రాంతంలో ఇల్లు షర్ట్ సర్క్యూట్ ద్వారా కాలిపోవడం జరిగింది .ఇల్లు కాలిపోయిన మంటలో మహిళా గ్రూపుల ద్వారా ఎత్తుకున్న లక్ష 65 వేల రూపాయలు మరియు ఒక తులం బంగారం ,పది తులాల వెండి నిత్యవసర వస్తువులు, బీరువా ,టీవీ నిత్యావసరాలకు సంబంధించిన ప్రతిదీ కూడా ఏ ఒక్కటి పని రాకుండా కాలిపోవడం జరిగింది. ప్రతిరోజు కూలి పని చేసుకుంటేనే బతికే పరిస్థితి ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని గ్రామస్తులు కోరారు.మరియు ఎవరైనా ఆర్థిక సాయం చేయగలరని గ్రామ స్థానికులు కోరారు.





## జిల్లా ఎడిటర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

పెద్దపల్లి,డిసెంబర్ 23(జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా ఎడిటర్స్ అసోసియేషన్ నూతన ఎన్నిక బాలసాని వెంకటేష్, మల్లెబోయిన శ్రీనివాస్,ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన పెద్దపల్లి జిల్లా ఎడిటర్స్ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. జిల్లాలో పత్రిక సంపాదకులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. సమస్యల సాధన కోసం ఐక్యంగా ఉండాలని తీర్మానించారు. అనంతరం పెద్దపల్లి జిల్లా ఎడిటర్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవకం ఎన్నుకున్నారు. పెద్దపల్లి జిల్లా ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా చేగొండ రవి కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా కొల్లూరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా ఎన్ డి తివారి, కోశాధికారిగా బొల్లం వేణు, ప్రచార కార్యదర్శిగా పల్లె శాంతిరాజ్, కార్యవర్గ సభ్యులుగా మల్లెబోయిన శ్రీనివాస్, బాలసాని వెంకటేశం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడ్డ అధ్యక్షులు చేగొండ రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ.తనపై నమ్మకంతో అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.



## సీఎం కప్ క్రీడల్లో సత్తా చాటిన ఐపీఎస్ విద్యార్థులు

సుల్తానాబాద్,డిసెంబర్ 23(జనంసాక్షి) :
గ్రామ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సీఎం కప్ టేబుల్ టెన్నిస్,ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్, బాక్సింగ్, అథ్లెటిక్స్,క్రీడా పోటీలలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక, ఆరోగ్యానికి దోహదపడతాయని, క్రీడల వలన ఏకాగ్రత పెరుగుతుందని, విద్యార్థులు రాష్ట్రస్థాయిలో రాణించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం, ఇక్బాల్, శివ, సతీష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 23, (జనంసాక్షి): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఇండిపెండెంట్ బాప్టిస్ట్ చర్చిలో సోమవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ప్రభుత్వపరంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అధికారులు, నాయకులు పాల్గొని, మండల పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులకు, క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపిడివో సత్తయ్య, ఎల్లారెడ్డిపేట గ్రామ కార్యదర్శి ప్రవీణ్, ఆర్ఐ సంతోష్ కుమార్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సబేర బేగం, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంట లక్ష్మి, సర్కిల్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ రాజేష్, మండల అధ్యక్షులు పాస్టర్ ప్రేమ్ కుమార్, క్రీస్తుదాస్, అబ్రహం, ఏసుదాసు, మధుబాబులు పాల్గొన్నారు.

## నాపై తప్పుడు ప్రచారం చేయడం సరికాదు



సుల్తానాబాద్,డిసెంబర్ 23(జనంసాక్షి) :
దళితులను చిన్న చూపుతో నాపై ఆరోపణ చేశారంటూ ర్యాకేల్దేవ్పల్లి గ్రామానికి చెందిన ఇరుగురాళ్ల కవిత అన్నారు.సుల్తానాబాద్ మండలంలోని చిన్న బొంకూర్ అనుబంధ గ్రామం రెబల్దేపల్లి గ్రామానికి చెందిన ఇరుగురాళ్ల కవిత 2021 ఏప్రిల్ లో మహిళా సంఘం వివో గా పనిచేశారు.ఆ సమయంలో తేజ మార్గదర్శి గ్రూపు సభ్యులకు లోన్స్ ఇప్పించగా నెల నెలకు సక్రమంగా సభ్యులు కట్టకపోవడంతో పలుమార్లు సంఘం సమావేశాలు నిర్వహించి సభ్యులకు తెలియపరచిన వారు కట్టలేదని తెలిపారు అదే సమయంలో నాకు ఆరోగ్యం బాలేక కరీంనగర్ హాస్పిటల్ లో ఉండడం జరిగింది హాస్పటల్లో ఉన్న సమయంలో సిసి మేడం వివో కు సంబంధించిన పుస్తకాలు తీసుకువెళ్లడం జరిగిందని ఈనెల శనివారం రోజు శ్రీనిధికి సంబంధించిన లెక్కలు చేస్తుండగా ఉషన అన్వేష్ తన తండ్రి ఉషన రాజయ్య నాపై గొడవకు దిగి నిన్ను ఎన్నటికున్న చంపుతా అంటూ బెదిరిస్తూ మహిళా అని చూడకుండా నోటికి ఇష్టం వచ్చినట్టు బూతులు తిడుతూ నాపై దాడి చేసే ప్రయత్నం చేశారంటూ తెలిపారు.ఒక దళిత మహిళ అని చిన్న చూపుతో నాపై ఆరోపణలు చేయడం జరిగిందని దీనిపైన సుల్తానాబాద్ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని మహిళా సంఘం గ్రూపులలో నేను అవినీతికి పాల్పడ్డారని తనపై చేసిన ఆరోపణను సరికాదని అన్నారు గత కొన్ని సంవత్సరాల కిందట భూషణ అన్వేషకు 50 వేల రూపాయలు అప్పుగా ఇవ్వగా ఆ డబ్బులు అడిగితే గొడవకు దారి తీసే ఉద్దేశంగా మాట్లాడుతున్నాడని అలాగే ఏబీవీపీలో పనిచేసే సమయంలో తనకు 20వేల రూపాయలు స్కూల్ ఫీజు కట్టాలని తనకి ఇవ్వగా అమౌంటు తన సొంత ఖర్చులకు వాడుకొని ఫీజు కట్టలేదని తెలిపారు.ఈ విషయంపైనే అడుగుతే గ్రామంలో ప్రజలను తప్పుదోవ పట్టించి నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు.

# ఆర్జీ-3, ఏ.పి.ఏ. లో ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





రామగిరి, డిసెంబర్ 23(జనంసాక్షి) : సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి సంస్థ రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల ఆధ్వర్యంలో సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఉదయం జి.యం.కార్యాలయంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఆర్జీ.-3 జి.యం. నరేంద్ర సుధాకర రావు సింగరేణి పతాకావిష్కరణ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం క్రీడా ప్రాంగణం ఏరియా లోని వివిధ గనులు, విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ప్రారంభించి తిలకించారు. అంతేకాకుండా సాయంత్రం క్రీడా ప్రాంగణంలో నిర్వహించి నటువంటి సభా కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్జీ.-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, ఇతర అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ తెలంగాణలోనే ముఖ్య భూమిక పోషిస్తుందని, ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాది మందికి జీవనోపాధి కల్పిస్తుందని అన్నారు. అంతేకాకుండా పరిసర ప్రాంతాల ప్రజల కోసం అనేక సామాజిక సేవ, పర్యావరణ హిత కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత కోసం వివిధ విభాగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ అవసరాల నిమిత్తం బొగ్గును వెలికి తీసి సరఫరా చేయడంతో పాటు, థర్మల్, సోలార్ విద్యుత్ కూడా ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందరికీ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి ఏరియాలో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన అధికారులను, ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఉత్తమ సేవా సభ్యులకు బహుమతులను అందజేశారు. స్థానిక కళాకారులు జానపద, సినీ గీతాలను ఆలపించారు. అంతేకాకుండా సింగరేణి ఉద్యోగులు, కళాకారులు, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, సేవా సభ్యులు జానపద, సినిమా గీతాలపై నృత్యాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. తదుపరి సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏరియాలో మహిళలకు నిర్వహించిన వివిధ ఆటల పోటీల, వెల్ బేబీ షో పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.వి.రావు, ఎం.రామచంద్రరెడ్డి, కోట రవీందర్ రెడ్డి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్.వెంకట రమణ, సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు, విజయలక్ష్మి వెంకటేశ్వర్లు, ఎస్వోటుజిఎంలు జి.రఘుపతి, బి.సత్యనారాయణ, అధికారులు పి.శ్రీనివాసులు, వై.విజయ శేఖరబాబు, ప్రాజెక్ట్ అధికారులు కె.నాగేశ్వరరావు, జె.రాజశేఖర్, రాజేంద్రకుమార్, సుదర్శనం, వివిధ గనుల, విభాగాల అధిపతులు, అధికారులు, కార్మిక సంఘాల నాయకులు,ఉద్యోగులు, సేవ సభ్యులు పాల్గొన్నారు.

# అంకిత భావంతో పనిచేసే వారికే గుర్తింపు



**హుజూరాబాద్, డిసెంబర్ 23 ( జనంసాక్షి) :** తన ఉద్యోగాన్ని ఉద్యోగంగా కాకుండా బాధ్యతగా అంకితభావంతో నిర్వర్తించిన వారికే సరైన గుర్తింపు లభిస్తుందని పలువురు వక్తలు అన్నారు. సోమవారం హుజూరాబాద్ పట్టణంలోని గాంధీనగర్ ప్రభుత్వ పిఎస్ లో ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులకు వీడ్కోలు, సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇతర ఉద్యోగాలకు ఉపాధ్యాయ వృత్తికి చాలా వ్యత్యాసం ఉంటుందని పిల్లల పట్ల ప్రేమతో బాధ్యతతో వ్యవహరించిన ఉపాధ్యాయులకు ఏ ప్రాంతంలో ఉన్న సరైన గుర్తింపు ఉంటుందని అన్నారు. ఇతర పాఠశాలకు బదిలీ అయినప్పటికీ ఉన్న సమయంలో తాము చేసిన విద్యార్థి సేవలకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బదిలీ అయిన సాధుల విజయలత, తిరుపతి రాజేందర్ లను శాలువాతో మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బి కవిత స్వర్ణలత తిరుమల శోభారాణి అమ్మ పాఠశాల చైర్పర్సన్ స్వప్న ఏం సి మాజీ చైర్మన్ మాధవి ఆయాలు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వయంభు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలు..



తంగళ్ళపల్లి డిసెంబర్ 23 (జనంసాక్షి): స్వయంభు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ ప్రథమ వార్షిక బ్రహ్మోత్సవాలను తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ప్రథమ వార్షికోత్సవాలను శ్రీ నమిలికొండ రమణాచార్య స్వామి పర్యవేక్షణలో ఉదయం తొమ్మిది గంటల నుండి బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనము, పుణ్యా వచనము, దీక్షా స్వీకరణ, కంకణ ధారణ, యాగశాలలో చతుస్థానార్చన, అఖండ దీప స్థాపన, అగ్ని ప్రతిష్ఠ హోమాలు, నిత్య పూర్ణాహుతి, బలిహరణం కార్యక్రమాలు వేద పండితులు వేద మంత్రోచ్చరణల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలు మంగళవారం రోజున శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం, బుధవారం రోజున వాహనసేవ, ఏకాంత సేవతో ఈ బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ అధ్యక్షుడు మచ్చ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాద స్వీకరణ గావించారు.



# జాతీయస్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు ప్రోత్సాహకం..

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్..



**గంభీరావుపేట డిసెంబర్ 23 (జనంసాక్షి):** గంభీరావుపేటమండలం కొత్తపల్లి గ్రామంలో సోమవారం రోజు త్రో బాల్ ఆటలో, ప్రభుత్వ పాఠశాల నుండి త్రో బాల్ , ఆటలు ఆడటానికి జాతీయస్థాయిలో ఆడటానికి ఎంపికైన క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం, నిధుల నుండి జిల్లా పాలనాధికారి సందీప్ కుమార్ క్రీడాకారులను ప్రోత్సహించడానికి సుమారు 40 వేల ,విలువ కలిగిన క్రీడా సామాగ్రి, అనగా శూలు మరియు ఆటకు సంబంధించిన డ్రెస్సులు, మరియు టీ షర్టులను, అందించగా అదేవిధంగా ఈ సందర్భంగా క్రీడాకారుల యొక్క ప్రయాణ ఖర్చుల నిమిత్తం సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి , 10 వేల రూపాయలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ క్రీడాకారులకు ప్రోత్సాహం అందించాలని ఆలోచన కొద్దీ ఎటువంటి ఆటకు సంబంధించిన క్రీడాకారులను ప్రజా ప్రభుత్వం, అన్ని రకాలుగా ప్రోత్సహిస్తుందని తెలపడం జరిగింది. ఈ సందర్భంగా క్రీడాకారులు కేకే మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మండల అధ్యక్షుడు హమీద్, హర్షనుమాన్లు, క్రీడాకారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హమిద్ , బీసీ అధికార ప్రతినిధి పర్శ హనుమాన్లు , మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, గంగి స్వామి, కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు గుర్రం రాజా గౌడ్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ రాజనర్సు సీనియర్ కాంగ్రెస్ నేత గోపాల్ రెడ్డి , విట్టల్ గౌడ్ , మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆజం ,రాజం మహిపాల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ రైతుకు సన్మానం

రామగిరి, డిసెంబర్ 23(జనంసాక్షి) : జాతీయ రైతు దినోత్సవం మరియు సిద్దిపేట జిల్లా ములుగు లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చర్ యూనివర్సిటీ పదవ వార్షికోత్సవ సందర్భంగా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డా. ప్రొఫెసర్ దండా రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆక్స్ ఫర్డ్ యూకే సైనో క్యాప్చర్ చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డా. ప్రొ.ఉమా శంకర్ సాగరం చేతుల మీదుగా సన్మానించడం జరిగింది. వేముల వెంకటేశ్వర్లు ఈ మధ్యలోనే ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ ఉత్తమ రైతు గా గుర్తింపబడి, మిలియనీర్ ఫార్మర్ ఆఫ్ ఇండియా అవార్డు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములో ఇఇ ఓ ఆర్ డైరెక్టర్ డా. ఆర్ కె మాథూర్, రిజిస్ట్రార్ ఏ.భగవాన్ లతో పాటు రత్నాపూర్ కేవీకే సైంటిస్ట్ డా.అమనగంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఉత్తమ రైతు వేముల వెంకటేశ్వర్లు దంపతులను



## వార్షికోత్సవం సందర్భంగా అయ్యప్ప స్వామి నగర సంకీర్తన కార్యక్రమం

**సుల్తానాబాద్,డిసెంబర్ 23(జనంసాక్షి) :** శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం నీరుకుల్ల రోడ్డు సుల్తానాబాద్‌లో కొలువుదీరిన అయ్యప్ప స్వామి దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా. సోమవారం,దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని ప్రజల సందర్శనార్థం నగర సంకీర్తనలో భాగంగా రథోత్సవంతో అయ్యప్ప మాలధారులు, భక్తులు, మహిళలచే కోలాట నృత్యం, మేల తాళాలతో అయ్యప్ప నామ సంకీర్తనలతో అంగరంగ వైభవంగా దేవాలయం నుండి బయలుదేరి పురవీధుల గుండా హనుమాన్ నగర్, శ్రీవాణి జూనియర్ కాలేజి మీదుగా వేణుగోపాలస్వామి గుడికి చేరుకొని, అక్కడ స్వామివారికి జలాభిషేకం పుష్పాభిషేకం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, హనుమకొండ జిల్లా బాధ్యులు ఆలయ కమిటీ చైర్మన్ బుచ్చిరెడ్డి, బీసీ సెల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తొర్రికొండ ప్రభాకర్ తో పాటు ఆరేపల్లి రత్నం, మాటేటి శ్రీనివాస్ గురు స్వామి అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## దేశానికి వెన్నుముక రైతు వారి ఆత్మ గౌరవాన్ని పెంచాలి

- పొలం బాట పట్టిన ఆల్ఫోర్స్ విద్యార్థులు
- ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు
- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

**సుల్తానాబాద్,డిసెంబర్ 23(జనంసాక్షి) :** వ్యవసాయదారిత దేశంలో వెన్నుముకగా నిలుస్తున్న దేశ రైతుల ఆత్మగౌరవాన్ని పెంచాల్సిన అవసరం ఉందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా సోమవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులు పొలం బాట పట్టారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు తగిన గిట్టుబాటు లేక రైతులు ఎంతో మనోవేదనతో ఉంటున్నారని వారు ఆర్థికంగా ఎదగలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రైతులకు ఏ కష్టం లేకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మనం నిత్యం తినే ధాన్యాన్ని రైతులు ఎలా పండిస్తున్నారని తెలిపేందుకే ఆల్ఫోర్స్ విద్యార్థులను నేరుగా పంట పొలాల వద్దకు తీసుకెళ్లి వారి పడుతున్న కష్టాన్ని ప్రత్యక్షంగా చూపించడం జరిగిందన్నారు. రైతులు చేసే పనితీరును విద్యార్థులతో కలిసి నాట్లు వేయడం ఎరువు చల్లడం వంటివి చేసి విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై విద్యార్థులు ప్రదర్శించిన నాటిక పలువురిని కంటతడి పెట్టించింది. అంతకుముందు పొలం వద్ద కేక్ కట్ చేసి మహిళ రైతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం రైతులు బండ మాధవి, రేణుక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షలు

- ఉత్పత్తి భాగ్యస్వామ్య మవుతూ సేవా కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయం
- ఎస్ ఓ టు జీఎం రఘుపతి




**రామగిరి, డిసెంబర్ 23(జనంసాక్షి) :** సింగరేణి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సింగరేణి యువబలగం రామగుండం రీజియన్ వారి ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి మైదానం నందు ఉదయం 7గంటలకు ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య గారిచే దాదాపు వంద మందికి ఉచితంగా షుగర్ పరీక్షలు చేసి వారికి ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్జీ- 3 ఏరియా ఎస్ ఓ టు జిఎం రఘుపతి మాట్లాడుతూ సింగరేణి లో పనిచేసే యువ కార్మికులు అటు రక్షణ కూడిన ఉత్పత్తి లో కృషి చేయడంతో పాటు, సామాజిక బాధ్యతగా కార్మికులు అంత ఒక బృందంగా ఏర్పడి ప్రతి నెల ఒక వంద రూపాయలు జామచేస్తూ వచ్చిన మొత్తమును సేవ కార్యక్రమాలకు ఉపయోగించడం చాలా సంతోషకరమైన విషయం అని, షుగర్ పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ శరణ్య గారిని అభినందిస్తూ, సింగరేణి యువ బలగం టీం సభ్యులు గతంలో నిరుపేద కుటుంబానికి నిత్యావసర వస్తువులు, ఒక కాంట్రాక్టు కార్మికుడికి వైద్య ఖర్చులు నిమిత్తం సహాయం చేయడం, అలాగే ఇటీవల నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి చనిపోతే వారి కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ఇలాంటి మంచి కార్యక్రమాలను భవిష్యత్తులో ఈ యొక్క బృందం సంఖ్య పెరిగి ఇంకా ఉన్నతమైన సేవ కార్యక్రమాలు చేయాలని సింగరేణి యువ బలగం టీం సభ్యులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని, ఈ య్నొక్క బృందానికి మా యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, సురేష్,సంతోష్, శేషీ కుమార్, మారుతి,బెల్లం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన సింగరేణి ఆవిర్భావ వేడుకలు



**యైటింక్లయిన్ కాలని డిసెంబర్ 23(జనంసాక్షి) :** ఆర్జీ-2 ఏరియాలో 136వ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఎపిజే.అబ్దుల్ కలాం స్టేడియం నందు ఘనంగా ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య హాజరై వేడుకలలో భాగంగా ముందుగా ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జండా ఆవిష్కరణ చేసి ఉద్యోగులందరికీ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి జీఎం ఆఫీసు ఉద్యోగులతో పంచుకున్నారు. ఆనంతరం డా॥ ఎపిజే అబ్దుల్ కలాం స్టేడియం నందు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ప్రారంభించారు. ఆనంతరం జీఎం మాట్లాడుతూ సాయంత్రం జరిగే ప్రధాన వేడుకలలో ఉత్తమ ఉద్యోగులకు సన్మానం సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర గ్రామాల ప్రజలు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు, ఓసిపి-3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, వికేపి ప్రాజెక్ట్ అధికారి నేహ్రు, ఏరియా ఇంజినీర్ నరసింహారావు, ఏరియా రక్షణ అధికారి సంతోష్ కుమార్, డిజిఎం(సివిల్) ధనుంజయ, డిజిఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, డిజిఎం (వర్క్‌షాప్) ఎర్రన్న, ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, డిజిఎం (ఐఈడీ) మురళీకృష్ణ, డిజిఎం (ఫైనాన్స్) వెంకట రామచంద్ర, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయి, రెస్క్యూ సూపరింటెండెంట్ బింగి మాధవరావు, నిమ్ డీజీఎం హుస్సేనీ, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్, డాక్టర్ మహిపాల్, క్వాలిటీ మేనేజర్ సుభాష్, పర్యావరణ అధికారి వేణు, ఎస్ఈ (పర్జేజ్) పండరీనాథ్, ఎస్టేట్స్ అధికారి సునీత, ఫారెస్టు అధికారి నవీన్ కుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డివైపిఎం నల్లివెల్లి వేణుగోపాల్, నందికొండ వంశీధర్, సీనియర్ పర్సనల్ అధికారి రాజు, ఆర్జీ-2 ఏరియాలోని వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సింగరేణి ఆవిర్బావదినోత్సవ వేడుకలు..



ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆర్.జి.1 ఏరియా ఉత్తమ ఉద్యోగులు తెల్లబియ్యం దేవయ్య, ఎలేక్ట్రిషియన్, ఏరియా వర్క్‌షాఫ్, వి. సోమనర్సయ్య, ఇ.ఫై ఫిట్టర్, జిడికే 5 ఓ.సి.,కె. కొమురయ్య జిడికే 11 ఇంక్లైన్, ఇ.ఇ (ఈ అండ్ ఎం), బంగారు సారంగపాణి, సీనియర్, పర్సనల్ (పర్సనల్ డిపార్ట్మెంట్ ) జియం ఆఫీస్ ఉత్తమ ఉద్యోగులు,అధికారులుగా ఎంపికైన వారికి వారి కుటుంబ సభ్యులకు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు జనరల్ మేనేజర్. ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు అనిత-లలిత్‌కుమార్, ఏఐటియుసి నాయకులు స్వామీ, మడ్డి ఎల్లయ్య, ఆరేల్లి పోషం, సి.ఎం.ఓ.ఐ నాయకులు పోనోగోటి శ్రీనివాస్, యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్ రావు, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, డిజియం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ బంగారు సారంగపాణి, శ్రావణ్ కుమార్, హన్మంతరావు, , ఎజియం ఐ.ఇ.డి ఆంజనేయులు, కుమార స్వామీ, పర్చేజ్ అధికారి బీమా ప్రాజెక్ట్ అధికారి చంద్ర శేఖర్, ఏజెంట్ చిలక శ్రీనివాస్, రమేష్, డిజీ.ఎం వర్క్ షాప్ జితేందర్ సింగ్, ఫారెస్ట్ అధికారి కర్ణ, డి.వై.ఎస్.సి వరప్రసాద్, వీరారెడ్డి, లేడిస్ క్లబ్ సభ్యులు సెక్రటరి శిరీష, సేవా జాయింట్ సెక్రటరి బీన సింగ్, చిలుక లక్ష్మి ఇతర అధికారులు పాల్గొన్నారు.





